## విజ్ఞాన్స్ వర్సిటీ విద్యార్థినికి పీహెచ్‌డీ

**విశాలాంధ్ర-గుంటూరు:** విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజినీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆళ్ల సుశీల అనే విద్యార్థినికి తమ యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. 'పెర్ఫార్మెన్స్ ఎవాల్యూషన్ ఆన్ యుటిలైజేషన్ ఆఫ్ స్నెయిల్ షెల్ పౌడర్ సిమెంట్ కాంపోసిట్ ఇన్ డిటీరియోరేటెడ్ స్ట్రక్చర్స్' అనే అంశంపై ఆమె పరిశోధన చేసిందని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోని ప్రొఫెసర్ ఏ.శివశంకర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈమె తన పరిశోధనలో భాగంగా మొత్తం ఐదుపేపర్లు పబ్లిష్ చేశారని తెలిపారు. డాక్టరేట్ పొందిన ఆళ్ల సుశీలను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## కళాశాలకు గర్వకారణం 'మ్యాథమెటిక్స్ పద్మావతి'

**విశాలాంధ్ర-గుంటూరు:** సీనియర్ గణిత శాస్త్ర అధ్యాపకురాలుగా, కళాశాల అధ్యాపక సంఘం అధ్యక్షురాలుగా నిబద్ధతతో పని చేస్తున్న చల్లా పద్మావతి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందటం వ్యక్తిగతంగా, కళాశాల పరంగా గర్వకారణంగా ఉన్నదని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా కళాశాలలో పద్మావతికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతిని శాలువా, బొకే, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సహా అధ్యాపకులు, విద్యార్థినిలు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాశయ్యకు సీపీఎం నేతల పరామర్శ

**విశాలాంధ్ర-తాడేపల్లి:** గత నెల రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారుడు కంచర్ల కాశయ్యను బుధవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య, సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వైసీపీ నేత షేక్ హుస్సేన్ మృతి

**విశాలాంధ్ర-తాడేపల్లి:** తాడేపల్లి నులకపేటకు చెందిన వైసీపీ నాయకులు షేక్ హుస్సేన్ మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. హుస్సేన్‌కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న వైసీపీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎండీ గోరేబాబు, నాయకులు యు.కళ్యాణ్, సుబ్బారావు, శ్రీనివాస్ రాజు, షఫీ తదితరులు బుధవారం ఉదయం హుస్సేన్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## నైపుణ్యమే ఉద్యోగాలకు ఆధారం

**విశాలాంధ్ర-గుంటూరు:** ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం మార్కులు ఆధారంగా అనుకున్న ఉద్యోగాలు సాధించ లేరని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ ఓరియంటేషన్ నైపుణ్యాల సాధన ద్వారా అనుకున్న ఉద్యోగాలను సంపాదించవచ్చునని 'వి ఎడ్యుకేర్' సంస్థ సీఈవో గోశాల అలెగ్జాండర్ అన్నారు. స్థానిక లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 'మాస్టరింగ్ ది ఫ్యూచర్-ఏ జర్నీ బియాండ్ బిటెక్' అంశంపై జరిగిన అవగాహన సదస్సులో అలెగ్జాండర్ మాట్లాడారు. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పుష్పరాజ్, చలపతి ఇంజనీరింగ్ కళాశాల ఆర్ అండ్ డీ రంగయ్య, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-తాడేపల్లి:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కుంచనపల్లి మెయిన్ రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే బుధ వారం కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, విద్యుత్ శాఖ అధి కారులతో కలిసి పరిశీలించారు. సుమారు 500 మీటర్లు మేర మెయిన్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పులపై విద్యుత్ శాఖ అధి కారులకు పలు సూచనలు చేశారు. సుమారు రూ.1 కోటి నిధులతో నిర్మించతలపెట్టిన మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సీసీ రోడ్డుతో పాటు, మురుగునీరు పారుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ డ్రెన్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే ఆర్కే వెంట నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, వైసీపీ నేతలు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం:** అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించటమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా పేర్కొన్నారు. బుధవారం తూర్పు నియోజకవర్గంలో కొత్తగా మం జూరైన పింఛన్లను స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆమె అంద జేశారు. రెండో వార్డు కార్పొరేటర్ మర్రి అంజలి, 8వ వార్డు కార్పొరేటర్ యిర్రి ధనలక్ష్మి, 15వ వార్డు కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్, 17 వార్డు కార్పొ రేటర్ ఫర్హాన, వైసీపీనేతలు యిర్రి సాయి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాయామ అధ్యాపకునికి లెఫ్టినెంట్ హోదా

**విశాలాంధ్ర-గుంటూరు:** గుంటూరు, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో వ్యాయామ అధ్యా పకునికి పనిచేస్తున్న కుర్రా హరికృష్ణకు ఎన్‌సీసీలో లెఫ్టినెంట్ హోదా లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో కమ్టీలో ఎన్‌సీసీ ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో జూన్ 12 నుంచి సెప్టెంబర్ 9 వరకు దాదాపు 3 నెలల పాటు జరిగిన శిక్షణలో ఉత్తీర్ణత సాధించి లెఫ్టినెంట్ హోదా పొందినట్లు పేర్కొ న్నారు. కుర్రా హరికృష్ణను విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య అభినందించారు.

# ఏఐఎస్ఎఫ్ మహాసభలు జయప్రదం చేయాలి

**విశాలాంధ్ర-గుంటూరు :** నెల్లూరులో ఈనెల 15, 16వ తేదీల్లో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాటాల కోసం ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకుంటారని నాజర్‌జీ ప్రకటించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులను మతతత్వంలోకి నెట్టేవిధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విద్యకు పెద్దపీట వేస్తానని చెప్పి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో ఉండే విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేకపోతున్నారని అన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభిస్తున్న ఐదు మెడికల్ కళాశాలలో 50 శాతం మాత్రమే కన్వీనర్ కోటాలో సీట్లు భర్తీ చేసి మిగతా సీట్లను బీ, సీ కేటగిరీలో భర్తీ చేస్తామని చెప్పడం వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5045 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శశి సాయి, అమరనాథ్, గణేష్, అజయ్, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

# శంఖారావ దీక్ష విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర-గుంటూరు :** విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఈ నెల 15వ తేదిన జరుగనున్న అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్షను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రిలు పిలుపునిచ్చారు. శంఖారావ దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ పెదరామయ్య ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని సంజీవ్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్, వెంగయ్యనగర్‌లలో అగ్రిగోల్డ్ బాధితులకు బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగస్టీన్, కోట మాల్యాద్రిలు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ రాష్ట్రంలో రూ.3685 కోట్ల భారీ ఆర్థిక కుంభకోణం చేసి 9 సంవత్సరాలు దాటిన నేటికి బాధితులకు న్యాయం జరుగలేదన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఐ అండదండలతో ముప్పాళ్ల నాగేశ్వరరావు సారథ్యంలో అనేక ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసి రూ.10 వేలు, రూ.20 వేలు లోపు వారికి కొంత మందికి రూ.906 కోట్లు కేటాయించారని, దీంతో 10.40 లక్షల మందికి మాత్రమే న్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మరణించిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున 142 మందికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, ప్రతి పోలీస్‌స్టేషన్‌లో బాధితుల అందరి బాండ్లు నమోదు చేశారన్నారు ముఖ్యమంత్రి మరలా అధికారంలోకి రావాలంటే అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లు కూడా అవసరమేనన్న విషయాన్ని గుర్తించి ఎన్నికలకు ముందే ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో చివరి బాధితునికి చివరి పైసా వచ్చే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కటారి లక్ష్మీ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**అనంతవరప్పాడు, ముట్లూరులో:** అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఈ నెల 15వ తేదిన జరిగే అగ్రిగోల్డ్ బాధితుల 'శంఖారావ దీక్ష'ను జయప్రదం చేయాలని కోరుతూ కుంచాల అంకమ్మరావు ఆధ్వర్యంలో అనంతవరప్పాడు, ముట్లూరు గ్రామాలలో అగ్రిగోల్డ్ బాధితులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ హాజరయ్యారు. నాగరాజకుమారి, కోమలి, కంగోని అంతయ్య, కోటేశ్వరమ్మ, ఉయ్యూరు సునీత, తోకల జయంతి కుమారి, ఉన్నవ అరుణ కుమారి, కొఠారి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

**విశాలాంధ్ర-మంగళగిరి:** మంగళగిరి గౌతమ్ బుద్ధ రోడ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సీపీఐ, సీపీఎం నాయకులు సంఘీభావం తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిలేనిరాహార దీక్షలను ప్రారంభించిన మంగళగిరి పట్టణ టీడీపీ నాయకులు ముందుగా అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేసి దీక్షలు ప్రారంభించారు. రిలే నిరహార దీక్షకు సంఘీభావం తెలిపిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్ రెడ్డి జైల్లో ఉన్నాడు కాబట్టి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు కూడా జైల్లో ఉంచాలని రాక్షసత్వంతోనే చంద్రబాబు నాయుడుకి రిమాండ్ విధించారని మండిపడ్డారు. సంఘీభావం తెలిపిన వారిలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, తుడిమెళ్ళ వెంకటయ్య, పంతగాని మరియదాసు, బుర్ల శ్రీనివాసరావు, హనుమయ్య, ఆర్దల వెంకట్రామయ్య, కాబోతు ఈశ్వరరావు, గౌహర్ జానీ, మత్తె అభిషేక్, ఆళ్ళమూడి హానోక్ బాబు, ఎస్ఎస్ చెంగయ్య, పిల్లలమర్రి బాలకృష్ణ, ముసలాపకీరయ్య తదితరులు ఉన్నారు.

**గుంటూరువైద్యం:** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో సీఐడీ అవలంభించిన తీరు అభ్యంతరకరమని, ఆయన హోదా, వయస్సు, పౌర హక్కుల చట్టం నియమ నిబంధనలను సీఐడీ తుంగలో తొక్కటం ప్రభుత్వ నిర్బంధ వైఖరికి నిదర్శనమని అవగాహన సంస్థ విమర్శిస్తున్నట్టు ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ పట్ల పోలీసులు బీభత్సం సృష్టించారని, రాత్రంతా సిట్ కార్యాలయంలో ప్రశ్నించడం, అర్ధరాత్రి జోరున వర్షంలోనే రాజమండ్రి సెంట్రల్ జైలుకు చేర్చటం లాంటి తంతులన్నీ యావత్తు వేధింపు కోసమేనన్న రీతిలో సాగాయని ఆయన విమర్శించారు. చట్టాలను దర్యాప్తు సంస్థలు గౌరవించాల్సిందేనని, అవినీతి కేసుల్లో నిజ నిజాలు నిగ్గు తేల్చాలనే అందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు.

**తాడికొండ:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో టీడీపీ నాయకులు బుధవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. నిజాయితీకి మారుపేరుగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెనాలి:** తెనాలి మున్సిపల్ అన్నాబత్తుని పురవేదికపై చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరసనగా బుధవారం మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంటరీ విభాగ మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు. వంగా సాంబిరెడ్డి, కేసిన కోటేశ్వరరావు, వీరవల్లి మురళి, రావి కృష్ణమోహన్, తాడిబోయిన హరిప్రసాద్, మహ్మద్ కుద్దూష్, దేవినేని రమాదేవి, గుమ్మడి భావన, గేసియా భేగం, బోయపాటి అరుణ, దివి అనిత, జాస్తి సరళ, రేణుక, విజయకుమార్, అల్లం లక్ష్మి, డా. వేమూరి శేషగిరిరావు, ఆవుల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో సమీక్ష

**విశాలాంధ్ర-గుంటూరు:** గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆధ్వర్యంలో మూడు జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ, డిస్ట్రిక్ రిజిస్టర్ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ శాండ్ సీనరేజ్ బకాయిలు సుమారు రూ.40 కోట్లు రావాల్సి ఉందని, వాటిని రాబట్టుటకు సత్వర చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.

## కచేరి సెంటర్‌లో సామూహిక రిలే దీక్షలు

**విశాలాంధ్ర-పెదకూరపాడు:** మండల కేంద్రంలోని కచేరి సెంటర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో సామూహిక రిలే దీక్షలు చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు రోజుకు ఒక మండలంలో రిలే దీక్షలు పడతామని జిల్లా టీడీపీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ తెలిపారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్ర వ్యాప్తంగా రిలే దీక్షలు చేపట్టారని, పెదకూరపాడు టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీధర్ సూచనలతో మండల కేంద్రాల్లో దీక్షలు చేపట్టామన్నారు. టీడీపీ నాయకులు వెన్న సాంబ శివరెడ్డి, నూర్జహాన్, ముంతాజ్, బెల్లంకొండ రాంగోపాల్‌రావు, బీసీ రాష్ట్ర నాయకులు నల్లమేకల వెంకటేశ్వరరావు, మక్కిన సాగర్, నెల్లూరు మల్లికార్జున, సురేష్, అనుపకల, కొండవీటి ప్రసాదు, శివమ్మ, గంగినేని లీలావతి, బీ ఆంజనేయులు, వీ అప్పారావు, ఎం సాగర్, బీ సురేష్, ఎం కృష్ణారావు, ఉన్నం గంగాధరరావు, జంగాల ప్రసాద్ పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన తెచ్చిన ఘనత జగన్‌దే

**విశాలాంధ్ర-అమరావతి:** దళారీ వ్యవస్థను నిర్మూలించి అవినీతిని అంతమొందించి గడప వద్దకే సంక్షేమ పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలంలోని ధరణికోట సచివాలయం-2 పరిధిలో నూతనంగా మంజూరైన 54 మందికి పెన్షన్లను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మంజూరైన టీవీఎస్ బైక్ ను లబ్ధిదారుడు లంకె గంగాధరరావుకు అందజేశారు. సర్పంచ్. తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం

**విశాలాంధ్ర-చేబ్రోలు:** ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని నారాకోడూరు సచివాలయం-1లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. ప్రజలకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన

**విశాలాంధ్ర-మంగళగిరి:** నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో మంగళగిరి శ్రామిక నగర్‌లోని మున్సిపల్ బీఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎస్.జాకబ్ రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలతో బతుకు దుర్భరం చేసుకోవద్దని, ఎటువంటి మత్తు పదార్థాలు తీసుకున్నా అవి ప్రాణాంతకమేనని, స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దని చెప్పాలన్నారు. మున్సిపల్ బీఎస్ఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం.దేవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రోజులు వ్యవస్థలను మేనేజ్ చేయలేరు

**విశాలాంధ్ర-మంగళగిరి:** వ్యవస్థలను అన్ని రోజులు మేనేజ్ చేయలేరని మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. పట్టణంలోని పలు అభివృద్ధి పనుల పరిశీలనకు బుధవారం ఎమ్మెల్యే వెళ్లిన సందర్భంలో పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఉద్దేశించి మీడియాతో ఆయన మాట్లాడారు. చంద్రబాబు అత్యంత అవినీతి పరుడని, అధికారం కోసం ఏమైనా చేయడానికి వెనుకాడడని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగింది కాబట్టే న్యాయస్థానాలు న్యాయం, ధర్మం వైపు నిలబడ్డాయన్నారు. ఈ కేసులో అవినీతి జరిగిందో లేదో అనేది పవన్ కళ్యాణ్ అంతరాత్మకు తెలిసి కూడా చంద్రబాబుకు నైతిక మద్దతు తెలపడం దుర్మార్గమని అన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు

**విశాలాంధ్ర-తెనాలి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు నెల్లూరు జిల్లాలో సెప్టెంబర్ 15, 16వ తేదీలలో నిర్వహించనున్నట్లు బుధవారం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ చెప్పారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపైన పోరాటాల కోసం ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకుంటారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపైన పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. నెల్లూరులో జరగబోయే ఈ మహాసభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చెన్నూరి సాయి, శివ, కోలా శేఖర్, తేజ, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల యజమానులకు విజ్ఞప్తి

**విశాలాంధ్ర-తెనాలి:** పట్టణంలో ఖాళీ స్థలాల యజమానులు తమ యొక్క ఖాళీ స్థలంలో ఉన్న చెట్లను, మొక్కలను తొలగించి, నీరు నిల్వ ఉండకుండా మెరక తోలించి శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమీషనర్ యం. జశ్వంతరావు కోరారు. ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల యజమానులు వారి స్థలాలను శుభ్రంగా ఉంచని యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అడ్రస్ లేని స్థలాలలో బోర్డులు పెడతామన్నారు. బుధవారం ఐతానగర్‌లో ఖాళీస్థలాలను పరిశీలించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్, యాంటీ లార్వల్ ఆయిల్స్ స్ప్రే చేయించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ అత్తోట నాగమణి, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, న్యాయవాది పెరికల దానియేల్, పాముల ప్రసంగి, ఎ.వెంకట్రావు, నగర దీపిక పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు చర్యలు

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల జాబితా స్వచ్ఛికరణకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో ఇంటింటికి ఓటరు కార్డుల వెరిఫికేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మాత్రమే క్లైమ్స్‌లు పరిష్కరించాల్సి వుందని, ఎటువంటి అనామలిస్ ఉండరాదన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలితా, వెంకటశివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మంచి చేయడమే జగనన్న లక్ష్యం

**విశాలాంధ్ర-ఫిరంగిపురం:** రాష్ట్ర ప్రజలకు మంచి చేయడమే జగనన్న ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు షేక్ షహెలా నర్గీస్ చెప్పారు. మండలంలోని మునగపాడులో నూతన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపిపి చేతులు మీదుగా గ్రామంలో నూతనంగా మంజూరైన 11మందికి పెన్షన్‌లు పంపిణీ చేశారు. షేక్. సలీమ్, ఉప సర్పంచ్ సాకె గోవిందు, గ్రామ పంచాయతీ సెక్రటరి విష్ణువర్ధన్‌రావు, సచివాలయం సెక్రటరి శివకోటేశ్వరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ గాయత్రి, షేక్. సుభానీ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## దుర్గి గ్రంధాలయం వార్షిక తనిఖీ

**విశాలాంధ్ర-దుర్గి:** దుర్గి శాఖ గ్రంథాలయం 2022-23 సంవత్సరానికి సంబంధించి నర్సరావుపేట గ్రేడ్-1 గ్రంథాలయం అధికారిణి యడ్లపాటి రాధ బుధవారం వార్షిక తనిఖీ చేశారు. దీనిలో భాగంగా స్థానిక గ్రంథాలయ అధికారి.పుల్లిబండ్ల వేణుగోపి నుంచి రికార్డులు తీసుకుని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ అభివృద్ధికి పంచా యతీ సెస్‌తో పాటు గ్రామస్తుల సహ కారంతో గ్రంథాలయం అభివృద్ధి జరుగు తుందన్నారు. పాఠకుల నుంచి డిపా జిట్లు సేకరించినట్లయితే పాఠకుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తీసుకురావాలని గ్రంథాలయ అధికారికి సూచించారు. గ్రంథాలయ అధికారి పి.గోపి, సబార్డినేటర్ మాచర్ల మెర్సి ఉన్నారు.

**CHANGE OF NAME**

I, **SHREENIVAS SARMA DENDUKURI** (Old Name), S/o. DENDUKURI NARASIMHA RAO, R/o. Door No. 118-7-747, Brahmin Street, Nallapadu, Guntur - 522005, Guntur District, Andhra Pradesh, have changed my name to **DENDUKURI SRINIVAS SHARMA.** Hereafter my name is known as **DENDUKURI SRINIVAS SHARMA.**

# విశాలాంధ్ర పల్నాడు జిల్లా

## పోషకాహార మాసోత్సవాలు

**విశాలాంధ్ర-వినుకొండ:** వినుకొండ మున్సిపాలిటీ పరిధి, బీ-సెక్టార్‌లోని కొత్తపేట 1, 2, 3 వార్డుల్లో బుదవారం పోషకాహార మాస ఉత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ కే శ్రీలత మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో గర్భవతులు బాలింతలు చిన్నారులకు ప్రభుత్వం అందించే పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు తక్కువ ఖర్చుతో కూడిన ఆకుకూరలు పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని కూరగాయలు పండ్లు చిరుధాన్యాలతో మనం రోజు తీసుకునే ఆహారంలో ఉండాలని వారు సూచించారు. హెచ్ఎం బీ ప్రభాకర్ రావు, ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ బి వీరమ్మ, రామిరెడ్డి, కోటేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## శంఖారావ దీక్ష విజయం కోసం కరపత్రాల పంపిణీ

**విశాలాంధ్ర-వినుకొండ:** ఈనెల 15న విజయవాడలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ కోసం నిర్వహిస్తున్న "శంఖారావం దీక్ష"ను జయప్రదం చేయాలని బుధవారం సీపీఐ నాయకులు కోరార. వినుకొండ మండలంలోని పానకాలపాలేము, పిట్టంబండ, పార్వతీపురంలలో నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. సీపీఐ వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, పులి పాటి శశి కుమార్, పి.మార్క్, చౌడయ్య, మార్క్, మల్లిఖార్జున, అనిల్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు

**విశాలాంధ్ర-వినుకొండ:** పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బుధవారం ఈపూరు మండలం ఊడిజర్ల గ్రామినికి చెందిన 30మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు కాగా, వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారి తనిఖీ

**విశాలాంధ్ర-యడ్లపాడు:** మండలంలోని లింగారావు పాలెంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలను బుధ వారం నరసరావుపేట ఉప విద్యాశాఖాధికారి కె.వేణు గోపాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. ఐఎఫ్‌పీ బోర్డులు, టాబ్‌లను ఉపయోగి స్తున్న తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనమును తనిఖీ చేశారు. పలువురు విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు.

## నూతన పింఛన్ల పంపిణీ

**విశాలాంధ్ర-దుర్గి:** మండలంలోని నెహూనగర్ తండాలో నూతన పెన్షన్లు మంజూర య్యాయి. దీంతో మాచర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, ముటు కూరు సర్పంచ్ గొంది నాసరయ్య, తోటకూర నాగేశ్వరరావు, ఎంపీడీవో కె.సమతా వాణి, తండా సర్పంచ్ సుబ్రమణ్యం పద్మబాయ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ నేతలు

**విశాలాంధ్ర-దుర్గి:** మండల పరిధిలోని కంచరగుంట్ల గ్రామానికి చెందిన పలువురు టీడీపీ శ్రేణులు బుధవారం వైసీపీలో చేరారు. మాచర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి మెడలో వైసీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీర్నీడి పాపారావు, కోట రామయ్య, వినుకొండ కాటయ్య, బీర్నీడి ముసలయ్య, బి.పెద్ద వెంకయ్య, కందుకూరి రమేష్, బి.రత్నం, బి.దాసు, కోట బాబు, వినుకొండ దాసు తదితరులు వైసీపీలోకి చేరిన వారిలో ఉన్నారు. వారి వెంట ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, మాదాసు బిక్షమయ్య ఉన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

**విశాలాంధ్ర-రెంటచింతల:** పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్క నిరుపేదకు అందించాలనే ఉద్దేశంతోనే గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమన్ని ఏర్పాటు చేయటం జరిగిందని పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం రెంటచింతల గ్రామంలో నాల్గవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి విచ్చేసిన పీఆర్కేకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, మద్దిరాల కృష్ణారెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, పూజల రామయ్య, పేర్ల ముత్తయ్య, మోదుగు శ్రీనివాసరెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, పాముల సంపూర్ణమ్మ, అల్లం ప్రతాప్ రెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, బద్దూరి బ్రహ్మారెడ్డి, పులి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ దీక్షకు సీపీఐ సంఘీభావం

**విశాలాంధ్ర-సత్తెనపల్లి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా, అన్యాయంగా అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో 'రిలే నిరాహార దీక్షలో' మాజీ మంత్రి, టీడీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న నిరాహార దీక్షకు సీపీఐ సంఘీభావం తెలిపింది. పార్టీ నాయకులు నరిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నామని అన్నారు. పట్టణ, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు

**విశాలాంధ్ర-పెదకాకాని:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బెయిల్‌పై విడుదల కావాలని, బాబుపై పెట్టిన కేసులు కొట్టేయాలని కోరుతూ పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని గ్రామంలోని కాకాని శివాలయం, కాకాని తోట, కాకాని దర్గాలో బుధవారం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాబు విడుదల కోరుతూ ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర-రొంపిచర్ల:** మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బుధవారం పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్ట్ చేసి రాజమండ్రి జైలులో పెట్టటాన్ని నిరసిస్తూ వి.రెడ్డిపాలెం గ్రామం నుంచి విప్పర్ల గ్రామం మీదుగా మర్రిచెట్టుపాలెం గ్రామం వరకు పాదయాత్ర చేశారు. టీడీపీ నాయకులు వనిపెంట చిన్న పిచ్చిరెడ్డి, వనిపెంట బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, లింగాల రామాంజనేయులు, కొండ్రాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్‌హెచ్‌ఓగా బాలకృష్ణ

**విశాలాంధ్ర-గురజాల:** నగర పంచాయతీ గురజాల నూతన ఎస్‌హెచ్‌ఓగా టి.బాలకృష్ణ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఎస్‌హెచ్‌ఓ బాలక్రిష్ణ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానానికి నాంది పలుకుతానని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారాలు చూపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# నిరంకుశ పాలన అంతమొందించాలి

**విశాలాంధ్ర-వినుకొండ:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ అప్రజా స్వామికంగా పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలువరించడం కోసం రాష్ట్రంలోని రాజకీయపక్షాలన్నీ ఏకం కావాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ చేపట్టిన నిరాహార దీక్షలకు సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జిల్లాలోని అన్ని కేంద్రాలలో సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని దానిలో భాగంగానే వినుకొండలో శివయ్య స్తూపం వద్ద టీడీపీ ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పాల్గొని ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ ఖండిస్తున్నదని ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేకుండా రెండేళ్ల క్రితం ఎఫ్ఐఆర్ నమోదైన కేసులో పేరు లేని చంద్రబాబుని ఇరికించి అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడాన్ని సీపీఐ ఖండిస్తోందన్నారు. మాజీ సీఎం కేబినెట్ హోదా కలిగిన ప్రతిపక్ష నాయకుడని, గవర్నర్, శాసనసభ స్పీకరుకు తెలుపకుండా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, బూదాల సాగర్ బాబు, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, ఏ పవన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ శశికుమార్, పేరు బోయిన మార్పు, దావీదు వందనం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడి అరెస్ట్ దుర్మార్గం: జీవీ

**విశాలాంధ్ర-వినుకొండ:** ఎటువంటి అవినీతి మచ్చలేని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై. వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసు బనాయించి జైలు పాలు చేయడం దుర్మార్గమని జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబుపై కేసు బనాయించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ప్రజాసంఘాలు ప్రతిపక్ష పార్టీలు నిరాహార దీక్షలో భాగంగా. వినుకొండలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతిని ప్రశ్నిస్తున్న. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైలు పాలు చేశారని. దీనిపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జీవి అన్నారు. నిజాయతీగా చంద్రబాబు జైలు నుండి బయటకు వస్తారని జీవి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, ప్రతిపక్షాల గొంతు నొక్కడం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందన్నారు. ఈ దుర్మార్గ పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు. ఉలవలపూడి రాము, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సుబ్బారావు. టీడీపీ నేతలు, సీనియర్ న్యాయవాదులు రామకోటేశ్వరరావు, సిద్ధయ్య, పొట్లూరు సైదారావు, టీడీపీ నాయకులు షమీ ఖాన్, పటన్ ఆయబ్ ఖాన్, పివి సురేష్ బాబు, పత్తి పూర్ణచంద్రరావు, పువ్వాడ కృష్ణ, కౌన్సిలర్ గ్రంధం కోటేశ్వరరావు, సౌదాగర్ జానీ భాష, పెండేల శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘ నేత జి.బాలకృష్ణ, తెలుగు యువత కాశి, లింగా రామయ్య, సిద్దారపు తు ఫరీద్, గంగినేని రాఘవ,యూత్ జానీ, జ్ఞానేశ్వర్ రావు,రామ కృష్ణ మాస్టర్, సుబ్బారావు, యువతా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**చిలకలూరిపేట:** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో జగన్ తన భయాన్ని బయటపెట్టుకున్నారని.. భవిష్యత్తులో తమ పరిస్థితి ఎలా ఉండబోతుందోనని వైసీపీ నేతలంతా భయంతో గడగడ వణికిపోతున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం చిలకలూరిపేట పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాటి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకు ఓటమి తప్పదని సర్వేలు స్పష్టంగా చెబుతున్నాయని, అందుకే ప్రజా సమస్యలను గాలికొదిలి, పాలనను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబును అసెంబ్లీలో అవమానించి బయటకు పంపించిన రోజు తాను ఏదో సాధించానని జగన్ భావించాడని.. కానీ చంద్రబాబు పూర్తిస్థాయిలో ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టిన తర్వాత వైసీపీ ప్రభుత్వంపై జులుం విదిల్చిన తీరు ప్రజలను సంఘటితం చేసిందన్నారు. ఈ దీక్షకు మద్దతుగా నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రమణ్యం విచ్చేసి పూలమాల వేసి సంఘీభావం తెలియజేశారు. ఈ దీక్షలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఉషారాణి, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కారంపూడి:** చంద్రబాబు పై అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. టీడీపీ చేపట్టిన దీక్షకులకు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదా పాల్గొని సంఘీభావం తెలిపారు. చివరికి ధర్మమే గెలుస్తుందని, చంద్రబాబు నాయుడు సచ్చీలురుగా విడుదలై, రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలతో ముఖ్యమంత్రిగా ఎన్నికవుతా రన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని గద్దె దించి గుణపాఠం చెప్పడానికి ప్రజల ఎదురు చూస్తున్నారని చెప్పారు. సైకో పాలనకు అంతిమ ఘడియలు వచ్చాయని, 2024లో టీడీపీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.

**పొన్నూరు:** చంద్రబాబును అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ అప్రజాస్వామికంగా పరిపాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలువరించడం కోసం రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన నిరాహార దీక్షలకు సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నియోజకవర్గంలోని కేంద్రాలలో సీపీఐ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని, దానిలో భాగంగానే పొన్నూరులో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పాల్గొని ఆయన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, అగ్రిగోల్డ్ ఏజెంట్ అండ్ వెల్ఫేర్ గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, టి.యోహాన్, ఆరేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు:** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక టీడీపీ కార్యాలయం ముందు కార్యకర్తలు, నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రతిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామాంజనేయులు హాజరై చంద్రబాబు అరెస్ట్ అక్రమమని, ఆయనను అరెస్టు చేసి వైసీపీ ప్రభుత్వం తప్పు చేసిందని అన్నారు. ఆయన కడిగిన ఆణిముత్యంలాగా మరల బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు షేక్ మేరా సాహెబ్, మాజీ జడ్పీటీసీ దుక్కుమల్ల భాగ్య రావు, నామినేని వెంకటనారాయణ, తెలుగుదేశం మండల పార్టీ కార్యదర్శి గింజుపల్లి శివరామప్రసాద్, తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు చిన్నం శ్రీకాంత్, మల్లం రామకృష్ణ, వార్డు మెంబర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**నరసరావుపేట:** చంద్రబాబుకు సంఘీభావంగా రిలే నిరాహార దీక్షలో నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న నాయకులకు అఖిలపక్ష నాయకులు మద్దతు తెలిపారు. డాక్టర్ సెల్ నాయకులు కడియాల వెంకటేశ్వర్లు, డాక్టర్ సెల్ సభ్యులు దీక్ష విరమింప చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మంగళగిరి:** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు బుధవారం రిలే నిరహార దీక్షలు చేపట్టారు. రిలే నిరహారదీక్షను ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రారంభించారు. "బాబుతో నేను" పేరుతో మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేనిరహార దీక్షలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. టీడీపీ నాయకులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సీపీఐ, సీపీయం నాయకులు సందర్శించి సహీభావం తెలియజేశారు. దీక్షశిబిరం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో సామాన్య ప్రజల చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై తమ యొక్క అభిప్రాయాలను తెలియజేశారు. సాయంత్రం మహిళ కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు.

## నూతన ఫించన్ల పంపిణీ

**విశాలాంధ్ర- శావల్యాపురం:** పేద ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పదకాలను అందజేయడం జగన్‌కే సాధ్యమని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వేల్పూరు-2 సచివాలయంలో నూతనంగా మంజూరైన పించన్లను లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తుమాటి కబ్బారావు, మాజీ జడ్పీటీసీ స్వర్ణాల వెంకట్రావు, ముండ్రు రాఘవరావు, మాజీ సొసైటీ చైర్మన్ ముండ్రు సాంబశివరావు, వార్డు సభ్యులు బిర్నీడి రత్నలత, సర్నాల కోటేశ్వ రమ్మ, చిలుకూరి లక్ష్మీనారాయణ, మారిశెట్టి ప్రసాద్, వైసీపీ నాయకులు సముద్రాల ప్రసాద్, బొల్లికొండ బ్రహ్మనందం, అలపాటి సాంబశివరావు, కంచుమాటి శేషగిరి, గుడిబండ్ల సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి ఆళ్ళ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే సంగం డెయిరీ లక్ష్యం

**విశాలాంధ్ర- నూజెండ్ల:** పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డెయిరీ పని చేస్తుందని వినుకొండ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ కొత్తపల్లి నాగ ప్రభువు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో బుధవారం సంగం డెయిరీలో ఎక్కువ పాలు పోసిన లబ్ధిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కంచర్ల బాబు, వినుకొండ సంగం డెయిరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు, వినుకొండ సంగం డెయిరీ మేనేజర్ కొత్తపల్లి నాగప్రభు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ములకలూరు సంగం డెయిరీ అధ్యక్షులు కంచర్ల వెంకట్రావు, గోరంట్ల వెంకట్రావు, జిల్లెళ్ళమూడీ వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ సూపర్‌వైజర్ గంటా రామకోటేశ్వరావు, సూపర్‌వైజర్ గంటా కిరణ్, వేతన కార్యదర్శులు కావూరి వెంకట్రావు, వై వెంకట్రావు పాల్గొన్నారు.

## శంఖారావ దీక్ష జయప్రదం చేయండి

**విశాలాంధ్ర- పొన్నూరు:** అగ్రిగోల్డ్ బాధితుల 'శంఖారావ దీక్ష' విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పొన్నూరు ఐలాండ్ సెంటర్లో కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాదారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, టి.యోహాన్, గుంటూరు కొండలు, ఆరేటి సురేష్, దేవరకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వినుకొండ అభివృద్ధికి కృషి

**విశాలాంధ్ర- వినుకొండ:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్ లో ఉన్న పనులతో పాటు అభివృద్ధి, సంక్షేమ పనులు పూర్తి చేస్తామని పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని బొల్లా బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్లో జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో బుధవారం సమీక్షాసమావేశం ఏర్పాటు చేశారు. నరస రావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, జిల్లా అధికారులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ జయప్రదం చేయండి

**విశాలాంధ్ర- బొల్లాపల్లి:** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీన చలో విజయ వాడ అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావా దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన బొల్లాపల్లి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 15 అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరోధిక దీక్షకు మద్దతుగా బొల్లాపల్లి మండలంలోని బాధితులు ఏజెంట్లు పెద్ద సంఖ్యలు తరలిరావాలని ఆయన కోరారు. సైదావలి, బాదుల్లా, నాగరాజు, బాల సైదా, శ్రీను, హుస్సేన్, నారాయణ, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కృషి

**విశాలాంధ్ర-శావల్యాపురం:** డ్వాక్రా మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సీసీలు, వీఓఏలు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని డీఆర్డీఏ పీడీ బాలునాయక్ అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో సీసీలు, వీఓఏలతో బుధవారం ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. శావల్యాపురం మండలంలో 336మంది మహిళలకు జగనన్న తోడు పథకాన్ని వర్తింపజేయాలని లక్ష్యంగా నిర్దేశించగా కేవలం 144మందికే చేశారని, మిగిలిన లక్ష్యాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని బాలూనాయక్ సూచించారు. జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాసరావు, సీసీలు ఖాజా, బేబీరాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం

**విశాలాంధ్ర- పెదకాకాని:** నంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు అందిస్తున్న సేవలు అభినందనీయమని జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. మండల పరిధిలోని నంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు బుధవారం జడ్పీ ఛైర్‌పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్‌కు విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నంబూరు జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో రూ.4 లక్షలతో నిర్మించిన కాంక్రీటు ఫ్లోరింగ్‌ను జెడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను ముందుగానే అందజేస్తామని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతి తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**విశాలాంధ్ర- గుంటూరు:** నెల్లూరు నగరంలో ఈ 15, 16 తేదీలలో జరుగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఏఎన్‌యూ) ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు నాసరయ్య పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఎన్‌యూలో బుధవారం జరిగిన సమావేశంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలలో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అవినాష్, కార్యదర్శి చైతన్య నాయక్, సునీల్, మధు, వాగ్యా నాయిక్, రాధ కృష్ణ, రవితేజ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సత్వర వైద్య సేవలు అందించాలి

**విశాలాంధ్ర- గుంటూరు వైద్యం:** ప్రభుత్వ ఆసుపత్రికి వెంటిలేటర్‌పై వచ్చే రోగులకు సత్వర వైద్య సేవలు అందించకుండా గదుల్లో కూర్చొని పాఠాలు చెప్పడం ఎంతవరకు కరెక్టని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ అత్యవర విభాగ వైద్యులను ప్రశ్నించారు. బుధవారం అత్యవసర విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవర విభాగానికి వెంటిలేటర్‌పై రోగులు వస్తే చూసేవారు కరువైయ్యారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రోగుల సహాయకులు వచ్చి ఫిర్యాదు చేయడంతో క్యాజువాల్టిని పరిశీలిస్తే సీనియర్ రెసిడెంట్ వైద్యులు కనిపించలేదని, ఆ సమయంలో సీఎంఓలు లేకపోతే వారి పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని హితవు పలికారు. క్యాజువాల్టి విభాగంలో నూతనంగా అత్యవసర మెడిసిన్ విభాగాన్ని ఏర్పాటు చేశామని, వారి సేవలు ఐసీయూ, క్యాజువాల్టి, పీడియాట్రిక్, లేబర్ వార్డుల్లో ప్రమాదకర స్థితిలో ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉన్న సమయంలో కాపాడాల్సిన బాద్యత ఎస్ఆర్‌లపై ఉందన్నారు.

## కలెక్టరేట్ ఎదుట రేపు సామూహిక ప్రార్ధన కూటమి

**విశాలాంధ్ర- గుంటూరు కార్పొరేషన్:** యూసీసీ చట్టబద్ధం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఐదు రోజులపాటు ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి మైనార్టీ మతాల పట్ల మత ప్రజల పట్ల, అంతేగాక ఒకే మతం ఈ దేశంలో ఉండాలి అన్న కోణంలో చర్యలకు దిగుతున్న దశలో, అలా కాదు అన్ని మతాలు కలిసి ఐక్యంగా ఈ దేశంలో జీవించాలని మత సామరస్యాన్ని కోరుతూ ఈ నెల 15వ తేదీన గుంటూరు కలెక్టరేట్ వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్రైస్తవుల ప్రార్ధన కూటమి ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్య వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్లమూడి రాజా సుందర బాబుతో పాటు యూదా మినిస్ట్రీస్ అధ్యక్షులు కె నెహెమ్యా, సి.డబ్ల్యూ.పి.ఎఫ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పాస్టర్ సహదేవ్, మెస్సయ్య మినిస్ట్రీస్ పాస్టర్ మద్దు జాన్సన్, ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లెల రాజు, సీనియర్ పాస్టర్లు క్రైస్తవులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్ జరిగిన విలేకరుల సమావేశంలో రాజా సుందర బాబు మాట్లాడారు. క్రైస్తవ ముస్లిం సోదరు లందరూ అధిక సంఖ్యలో పాల్గొలని పిలుపునిచ్చారు. సీనియర్ పాస్టర్లు, పాస్టర్ పేరు పోగు సురేష్ జేమ్స్, ఎఫ్రాయిం, కొండేపాటి మోషే, ఎం బర్న బాస్, ఐజాక్, వందనం, జె కృపారావు, పాకనాటి ఆందోని, క్రైస్తవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మద్దు ప్రేమ జ్యోతి బాబు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల కాగడాల ప్రదర్శన

**విశాలాంధ్ర- వట్టిచెరుకూరు:** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వట్టిచెరుకూరు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల టీడీపీ కార్యకర్తలు, నాయకులు మండల కేంద్రమైన వట్టిచెరుకూరులో బస్టాండ్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుంచి నిరసన చేపట్టారు. కార్యకర్తలు కాగడాల వెలుగులోని పలు వీధుల్లో కాలినడకన, బైక్‌లతో ర్యాలీ చేస్తూ జై బాబు జై జై బాబు, సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు.

# గణేష్ విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

**విశాలాంధ్ర-బల్లికురవ:** వినాయకచవితి పండుగ పర్వదినం పుష్కరించుకొని గ్రామాలలో గణేష్ విగ్రహాల ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని బల్లికురవ ఎస్సై వేమన ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకచవితి పండుగను ప్రతి ఒక్కరు ప్రశాంతమైన వాతావరణంలో సుఖశాంతులతో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల వద్ద పందిళ్లు మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు 5మందితో కమిటీ ఏర్పాటుచేసుకొని పూర్తి వివరాలతో గుర్తింపు కార్డుల నకలును పోలీసులకు అందించాలన్నారు. గణేష్ విగ్రహాలకు అనుమతులు తీసుకోకపోయినా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఈయూకు గుర్తింపు అభినందనీయం

**విశాలాంధ్ర-చీరాల రూరల్:** ప్రజారవాణా వ్యవస్థలోని ఎంప్లాయిస్ యూనియన్‌కు గుర్తింపు ఇచ్చి ప్రభుత్వం జీఓ విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చీరాల డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా కార్యాలయం వద్ద జండా ఎగురవేసి,కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వి.రావు మాట్లాడుతూ గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి,ప్రిన్సిపల్ సెక్రటరీకి, విసి, ఎండికి,ఏపిజే ఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుకి,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పీ.దామోదర్,సెక్రటరీ జి.వి.నరసయ్యకి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఈయూ ముందుంటుందన్నారు. శ్రీనివాసరావు, సునీల్, ఎం.శ్రీనివాసరావు, మురళీ, బాషా, ఏడుకొండలు అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**విశాలాంధ్ర-వేమూరు:** పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవారికి పెన్షన్ పంపిణీ చేస్తున్నారన్నారు. డి.ఆర్డి.ఏ.పి.డి.అర్జున్ రావు, రేపల్లె ఆర్డీ.వో పార్థసారథి, చుండూరు అమృతలూరు భట్టిప్రోలు ఎంపీపీలు జాలాది రూబెన్,రావర్ల నరేంద్ర, నాగమల్లేశ్వరి, జడ్పిటిసిలు ఉదయభాస్కర్, సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ ఉప్పు శిరీష,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు,వెంకటరెడ్డియ్యా, ఉయ్యూరు అప్పి రెడ్డి,ఐదు మండలాల ఎంపీడీవోలు, నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ

**విశాలాంధ్ర-చీరాల:** పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యతని, ప్రజలు ప్లాస్టిక్, వస్తువులు, రసాయనాలు ద్విచక్ర వాహనాలు అధికంగా వినియోగించడం ద్వారా పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయని చీరాల స్టేట్ బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణాధికారి రామానాయుడు అన్నారు. చీరాల సీనియర్ సిటీజన్స్ కార్యాలయంలో మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సదస్సు నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు నాగ విరాభద్రాచారి మాట్లాడుతూ ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణ బాధ్యత చేపట్టాలని,ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. అనంతరం జనపనార, గుడ్డ సంచులు,ఆవిష్కరించి,పంపిణీ చేశారు. కో చైర్మన్ ఏకాంబరేశ్వరరావు,బత్తుల బ్రహ్మారెడ్డి, గాదె హరిహారరావు, యలమందరెడ్డి, గుత్తి శివకుమార్,ఎంవి రామారావు,మునిరూళ్ళ ఖాన్,శీలం రవికుమార్,చుండూరు వాసు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**విశాలాంధ్ర-వేటపాలెం:** మండలం దేశాయిపేట పంచాయితీలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్ చేతుల మీదుగా బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. రూ.40 లక్షల వ్యయంతో దేశాయిపేట-2 సచివాలయం, రూ. 61,80 లక్షల వ్యయంతో దేశాయిపేట-4లో మరొక సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.దేశాయిపేట పరిధి లోని పేదలకు గత 20 ఏళ్ల క్రితం ఇచ్చిన పట్టాలకు బుధవారం పొజిషన్‌లు చూపించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరణం బలరాం, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్‌లు మాట్లాడుతూ ఇరవై ఏళ్ల క్రితం పేదలకు నివేసన స్థలాలు ఇచ్చి నెటికి పొజిషన్‌లు చూపిం చకపోయేసరికి మా దృష్టికి రావటంతో వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఇక్కడి సమస్యను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ఆర్డీవో సరోజిని, వేటపాలెం తహశీల్దార్ అశోకవర్ధన్,ఎంపీడీవో రూతుమ్మ,వేటపాలెం ఆర్బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు,చీరాల ఆర్బికే చైర్మన్ కావూరి రమణ రెడ్డి,లేళ్ల శ్రీధర్,కర్ణ లక్ష్మరావు,కట్టా గంగయ్య,బొడ్డు సుబ్బారావు,కర్ణ ప్రసాద్,బట్ట శ్రీను,దంతం మంతు,బట్ట సుబ్బారావు,బండారు విజయ్,ప్రుధ్వి చంద్ర మోహన్,సాధు రాఘువ,జిడుగు మస్తాన్,అందే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి

**విశాలాంధ్ర-వేటపాలెం:** హిందీ దినోత్సవ సందర్భంగా జడ్పీ.హైస్కూల్‌లోని విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ,డ్రాయింగ్ పోటీలు బుధవారం జరిగాయి.విద్యార్థులకు పోటీలు మానసిక ఉల్లాసానికి, దృఢ సంకల్పానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయుడు బి.దుర్గాప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో హిమజ,హిందీ ఉపాధ్యాయురాలు వి.జాన్సీలక్ష్మి, వ్యాసశ్రీ ,హితవచన పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఫుట్ బాల్ టీం సెలక్షన్స్

**విశాలాంధ్ర-చీరాల:** జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫుట్‌బాల్, అండర్ 20 క్రీడాకారుల ఎంపిక సెప్టెంబర్ 14వ తేదీ స్థానిక ఎన్.ఆర్.పి.ఎం హైస్కూల్ క్రీడా మైదానంలో మధ్యాహ్నం 3గంటలకు జరుగుతుందని జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ నూతల పాటి దేవదాసు అన్నారు. ఈ క్రీడా పోటీలకు హాజరగు సీనియర్ క్రీడాకారులు 1 జనవరి 2003లోపు జన్మించిన వారై ఉండాలని,అండర్ 20కి హాజరగు క్రీడాకారులు 1జనవరి 2005 నుండి 31 డిసెంబర్ 2007 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు.ఈ ఎంపికకు హాజరగు క్రీడాకారులు వయసు నిర్ధారణ కొరకు ఆధార్ కార్డు జిరాక్స్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలనిఇతర వివరాలకై చరవాణి నెంబర్లు నూతలపాటి దేవదాసు 9490335238, బొనిగల ప్రేమయ్య (ఫుట్ బాల్ క్యాంప్ ఇంచార్జ్)9866802309ను సంప్రదించాలని కోరారు.

# అధికారం అడ్డుపెట్టుకుని అరాచకం

**విశాలాంధ్ర-అద్దంకి:** జగన్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని టీడీపీ నేతలు జగన్‌పై ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో రామాటాకీస్ స్థలంలో పట్టణ బుధవారం బాబుకు తోడుగా మేము సైతం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టీడీపీ నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి చీకటి రోజులు మొదలయ్యాయని గుర్తు చేశారు. చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. వైసీపీకి అనుబంధంగా సీఐడీ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రతిపక్షాలపై కక్ష సాధింపులే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఎలాంటి స్కామ్ జరగలేదని చంద్రబాబును అరెస్టు చేయడం దురదృష్టకరమని స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై డిజెన్ టెక్ ఎండి వివరణ కూడా ఇచ్చారన్నారు. అసలు ఒక్క మనిషి కూడా ఫిర్యాదు లేని కేసులో చంద్రబాబును జైలుకు పంపి కక్ష సాధించుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితులలో వదిలే ప్రసక్తేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు.

**చీరాల రూరల్:** చీరాల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ నిరసన దీక్షలో పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, కౌతవరపు జనార్దన్ రావు, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, తేలప్రోలు నాగేశ్వరరావు,గొర్ల రాముడు, దగ్గుబాటి వెంకటరావు, దొడ్డు శామ్యూల్ పాల్గొన్నారు. వీరికి సంఘీభావంగా అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు కదలి వచ్చారు. నల్లవస్త్రాలతో యువ నాయకుడు ఎం.గౌరీ అమర్‌నాథ్ వచ్చి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్రజాస్వామికమైన ప్రభుత్వ చర్యలతో జైలుకు వెళ్లిన తమ నాయకుడు త్వరలోనే బయటకు వస్తారని,ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు.

**యద్దనపూడి:** తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు పిలుపు మేరకు పార్టీ అధినేత చంద్రబాబుపై వైసీపీ కుట్రలను ఎండగట్టేందుకు మండల పార్టీ కార్యాలయంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి నాగేశ్వరరావు,రంగయ్య చౌదరి,రాయపాటి సీతయ్య, గుదే తారకరామారావు,వంశీ కృష్ణ కోయ సతీష్,ఈరపనేని వాసు,రాయుడు, బోయపాటి సాంబశివరావు మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన తెలిపారు.

**బాపట్ల:** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పట్టణ నాయకులు శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తానికొండ దయాబాబు, గొలపల శ్రీనివాసరావు, ఫరీద్ మస్తాన్, మందపాటి ఆంద్రేయ, యలమంద,సూరగాని శేఖర్, కుట్టుబోయిన రమేష్ బాబు, తాత చిన్నబాబు, కొల్లూరు వెంకటరావు,వేమవరపు విజయ్, బొడ్డు గోవిందు ,షేక్ శాఖ ,పరిశా రమేష్ గౌడ్, బూర్ల రామసుబ్బారావు, షేక్ మస్తాన్ వలి, ధార అశోక్,దేశిరాజు సాయి,గోపి, కిషోర్,సలగల రాజ, కిరణ్,వెంకట స్వామి,బాలసుందర్,నక్కల శీతాలు,పసుపులేటి శివ, దమ్మాలపాటి రాఘవేంద్ర, మరియు బాపట్ల పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**రేపల్లె:** అక్రమ కేసులు,కక్ష సాధింపు చర్యలతో ప్రతిపక్ష పార్టీల నాయకులను అణిచివేసేందుకు,అవినీతి జగన్ కుట్రపన్నారని టీడీపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు విమర్శించారు. చంద్రబాబునాయుడు విడుదల కావాలని కోరుతూ టీడీపీ శ్రేణులు బుధవారం పట్టణంలోని శ్రీ బూర్గులమ్మ అమ్మవారి ఆలయంలోను,శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు జీ.వి నాగేశ్వరరావు,వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం,టీడీపీ లీగల్ సెల్ నాయకులు ధర్మతేజ,కె.వెంకటేశ్వరరావు,చింతారావు,యాలవర్తి లక్ష్మీ, గౌరీ రామకుమారి తదితరులు పాల్గొన్నారు.

**పర్చూరు:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు నమోదుకు నిరసనగా స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నాయకులు బాబు అరెస్టును ఖండించారు. దీక్షలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ షంషుద్దీన్, కొరిటాల సురేష్, నాయకులు మామిడిపాక హరిప్రసాద్, శ్రీరాం వెంకటసుబ్బారావు, ఏవీ కృష్ణ, కొండ్రగంటి శివ, కూరపాటి జగన్, మక్కెన శేఖర్ తదితరులు ఉన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర-కర్లపాలెం:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.కర్ల పాలెం పెద్దిటమ్మ ఫంక్షన్ హాల్‌లో జగనన్నకు బుధవారం చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్ ,జిల్లా రెవెన్యూ అధికారి ఏవిఎస్ఎన్. మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ విద్యాసాగర్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్,గనుల శాఖ ఏ.డి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి ఆయుష్మాన్‌భవ

**విశాలాంధ్ర-బాపట్ల:** ఆరోగ్య సంరక్షణ పథకాలపై అవగాహన పెంచడం, ఆరోగ్య సంరక్షణ సేవలను సంతృప్తి స్థాయిలో అందించడానికే ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన కార్యక్రమాలలో భాగంగా రూపొం దించిన పోస్టర్లను బుధవారం తన చాంబర్లో జిల్లా కలెక్టర్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి మొదలై డిసెంబర్ 31తేదీ వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డీఆర్వో ఏవిఎన్ఎస్ మూర్తి, డీఎంహెచ్ఓ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలి

**విశాలాంధ్ర-పర్చూరు:** ప్రజలందరికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని కోరుతూ మండలంలోని ఉప్పుటూరు వాటర్ ట్యాంక్ వద్ద బుధవారం ముస్లిం మహిళలు సామూహిక ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఇస్లాం నెలలో చివరి బుధవారానికి ప్రత్యేకత ఉందని మతపెద్ద షేక్ ఆషాబి తెలిపారు. పవిత్ర ఖురాన్ ప్రకారం ప్రవక్త మహ్మద్ ముస్తఫా రసూల్ తన ఆరోగ్య సమస్యలపై ప్రార్ధనలు చేయగా, సంపూర్ణ ఆరోగ్యం పొందారని, దానికి నిదర్శనంగా రాష్ట్రంలోని ప్రజలందరు ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రార్ధనలు చేసినట్లు ఆమె తెలిపారు. షేక్ నూర్‌జహాన్, ఖాతుంబి, ఖాదర్బి, షాకిరూన్, మహబూబ్బి, మైమూన్, కామిలా, ప్యారీ, ఖాజాబి, బషీరూన్ ప్రార్ధనలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఓటర్ల సవరణ జాబితా సర్వే

**విశాలాంధ్ర-బాపట్ల:** సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆయన సమావేశం అయ్యారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాలుగా 1,03,377 దరఖాస్తులు అందాయన్నారు. నేటి వరకు మొత్తంగా 37,871 దరఖాస్తులు పరిష్కరించామన్నారు. 4,260 దరఖాస్తులను తిరస్కరించామని మిగిలిన 55,982 దరఖాస్తులను విచారిస్తున్నామన్నారు. తొలగింపు ఓట్లలో 251 దరఖాస్తులు సమగ్ర విచారణ జరగలేదని గుర్తించామన్నారు. అర్జీలు పెట్టిన వారినే పొరపాటుగా తొలగించారని, అందులో 48 దరఖాస్తులు అలాంటివేనని వివరించారు. ఈ పొరపాట్లను పునః పరిశీలనలో గుర్తించామన్నారు. గడచిన వారంలో నూతన ఓటు హక్కు కొరకు 1,270 దరఖాస్తులు వచ్చాయని, తొలగింపుల కొరకు 4,718 దరఖాస్తులు, మార్పులు, చేర్పుల కొరకు 46 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన 9,994 దరఖాస్తులను విచారణ చేస్తామన్నారు. రానున్న ఎన్నికల కొరకు సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా రూపొందించే పనిలో ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు ఉన్నారని చెప్పారు. పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు మండలంలో వచ్చిన ఆరోపణలపై జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ను విచారణ అధికారిగా నియమించామన్నారు. క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణ కాంత్, టిడిపి నాయకులు షేక్ ఎండి గౌస్ బాషా, వైసిపి నాయకులు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ జయప్రదం చేయాలి

**విశాలాంధ్ర-అద్దంకి:** ఈనెల 15న చలో విజయవాడ అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం సభ జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు వి.హనుమారెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన అగ్రిగోల్డ్ కష్టమర్స్ బాధితుల సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో చలో విజయవాడ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అసోసియేషన్ అద్దంకి డివిజన్ అధ్యక్షులు ఎ.మణికుమార్, కార్యదర్శి బాలాజి,ట్రెజరర్ ఆదినారాయణ, సీపీఐ సీనియర్ నాయకులు కెవిఎడి ప్రసాద్ పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు

**విశాలాంధ్ర-అద్దంకి:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించడం జరుగుతుందని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అద్దంకి మున్సిపల్ పరిధిలో నూతనంగా మంజూరు కాబడిన పింఛన్లను లబ్దిదారులకు కృష్ణచైతన్య పంపిణీ చేశారు.

# విశాలాంధ్ర

## బాపట్ల జిల్లా

# చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే జైలుకు వెళ్లారు

**విశాలాంధ్ర-నిజాంపట్నం:** చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే జైలుకు వెళ్లారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు వ్యాఖ్యానించారు. నగరం మండలం ఏలేటిపాలెంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి పాల్గొన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా ఆయన్ను కావాలనే అరెస్టు చేసి జైల్లో పెట్టించారని బాలకృష్ణ చెప్పడం చాలా తప్పన్నారు. ప్రజాధనాన్ని తన సొంత కంపెనీలకు జమచేసుకున్నారని స్పష్టమైన ఆధారాలతో సహా నిర్ధారణ అవడంతోనే చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. తప్పు చేసిన చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టీడీపీ నాయకులు అవినీతిని సమర్థిస్తున్నారని చెప్పారు. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు ఎంపీ మోపిదేవి బంధువు కాబట్టే కావాలని చంద్రబాబుని రిమాండ్‌కు పంపించారని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. జడ్జి హిమబిందుకు తనకు ఎలాంటి బంధుత్వాలు లేవని ఎంపీ మోపిదేవి స్పష్టం చేశారు. నగరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు విద్య వైద్య సౌకర్యాలు కల్పించండి

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన తెగల కమీషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ తొలిసారిగా బాపట్ల వచ్చిన నేపధ్యంలో జిల్లా ఆదివాసి సంక్షేమ గిరిజన సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది తిరువీధుల శంకర ప్రసాద్,బాపట్ల మండల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు,అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే.సత్యనారాయణ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లాలో గిరిజన కుటుంబాలకు విద్య, వైద్య, సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ప్రజలకు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మండలంలోని సూర్యలంక అడవి పంచాయతీలో గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు.

# జగన్ ప్రభుత్వానికి తూట్లుపొడుస్తున్న అధికారులు

**విశాలాంధ్ర-కర్లపాలెం:** సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తుంటే కర్లపాలెంలో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తున్నారని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు కలెక్టర్ రంజిత్‌బాషాకు పిర్యాదు చేశారు. కర్లపాలెం పెద్దంటమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేయబడిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎంపీటీసీ తాంద్ర పలు విషయాలమై కలెక్టర్‌కి అర్జీ ఇచ్చారు. పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ రంజిత్ బాషాను కోరారు.

# మొదటి స్థానానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్:** ప్రభుత్వ సహకారంతో విశ్వవిద్యాలయాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని విశ్వవిద్యాలయ నూతన ఉప కులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మి అన్నారు. విశ్వ విద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా వ్యవసాయ కళాశాలకు సందర్శించి కళాశాలలో హెల్త్ క్లినిక్, విద్యార్థినుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూములను ప్రారంభించారు. డా.బి.వి.నాథ్ ఆడిటోరియంలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాలంటే తనకు ఎంతో అభిమానమని, ఇక్కడి బోధన, పరిశోధన, విస్తరణ నైపుణ్యాల ద్వారా ఎందరో విద్యార్థులు అంతర్జాతీయ ఖ్యాతి గడించారన్నారు. అదే ఖ్యాతిని 75 ఏళ్లుగా కళాశాల నిలబెట్టుకోవడం అభినందనీయమన్నారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.పి.సుధాకర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా.పి.సాంబశివరావు,పూర్వ అసోసియేట్ డీన్లు, బోధనా బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు ఆమెను ఘనంగా సత్కరించారు.

# ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్‌కు గుర్తింపు

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్:** బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఏపిపిటీడి ఎంప్లాయిస్ యూనియన్‌కు జీవో 97 ప్రకారం యూనియన్‌కు గుర్తింపు ఇచ్చిన సందర్భంగా బాపట్ల డిపో యూనియన్ నాయకులు వై.శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకలలో బాపట్ల డిపో యూనియన్ నాయకులు వై.ఎన్.రావు మాట్లాడుతూ 72 సంవత్సరాల చరిత్ర గల ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.యూనియన్ గుర్తింపు రావటానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి,చీఫ్ సెక్రెటరీ జవహర్ రెడ్డికి, ఏపీఎస్ఆర్టీసీ ఎండి,అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజుకి, ఏపిపిటీడి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ దామోదర్‌కి, పోలా భాస్కర్ ముఖ్య కార్యదర్శికి బాపట్ల డిపో యూనియన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఇంజనీర్స్ డే

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్:** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకుని 56వ ఇంజినీర్ దినోత్సవాన్ని ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటల బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లోని పరీక్షా భవన్‌లో ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపల్ షేక్ నజీర్ తెలిపారు. ముఖ్య అతిథిగా ఎస్పిఎస్‌జి, ఇస్రో గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్.శ్రీనివాసరావు, మరొక గౌరవ అతిథిగా హెక్సావేర్ టెక్నాలజీస్ రిక్రూట్‌మెంట్ జనరల్ మేనేజర్ సొగత్ సేన్ హాజరుకానున్నారని ప్రిన్సిపల్ నజీర్ తెలిపారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరానికి కృషి

**విశాలాంధ్ర-బాపట్ల రూరల్:** గిరిజనుల సమస్యల పరిష్కారనికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. బాపట్ల అడవి పంచాయతీలోనీ సూర్యలంక గిరిజన కుటుంబాలతో బుధవారం ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 75 సంవత్సరాల కాలంలో ఏ ప్రభత్వాలు చేయలేని విధంగా వైసీపీ ప్రభుత్వం గిరిజన సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గిరిజన కుటుంబాలకు విద్య,వైద్య,సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాజ దేబోరా, తహసీల్దార్ సంధ్యారాణి,ఆదివాసి సంక్షేమ గిరిజన సంఘం నాయకులు బాపట్ల మండల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు,ప్రముఖ న్యాయవాది తిరువీధుల శంకర ప్రసాద్ నటాజన్,చౌటూరి రమేష్, గిరిజన సంఘాల ప్రతినిధులు దేవరకొండ రాము,కర్రెదుల ప్రసాద్,ఎస్.ధర్మా రాజు తదితరులు పాల్గొన్నారు.